వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
సోమవారం 19, ఫిబ్రవరి 2024 | 8 పేజీలు



## సేవాభావంతో విధులు నిర్వర్తించాలి




సిబ్బందికి టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ సూచన
వరంగల్ జెడ్ఎస్టీసీలో మేడారం జాతర సన్నద్ధత సమావేశం

ప్రభాతవార్త-బాలసముద్రం: మేడారం శ్రీసమ్మక్క సారలమ్మ మహాజాతరలో సేవా భావంతో విధులు నిర్వర్తిస్తూ భక్తులకు నాణ్యమైన మెరుగైన సేవలు అందించాలని తమ సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) సూచించారు.

# జనసంద్రమైన..... మేడారం



వివరాలు 2 లో..

- జాతర ప్రాంత పరిసరాలన్నీ భక్తులే ..
- పట్టణాలు, నగరాలు, పొరుగు రాష్ట్రాల దారులన్నీ మేడారం వైపే
- పస్ర నుండి నార్లాపురం చింతలక్రాస్ వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు
- ఆదివారం సెలవుదినం కావడంతో తాడ్వాయి నుండి కూడా పెరిగిన వాహనాల రద్దీ
- పెరిగిన పొరుగుదేశాల పర్యాటకుల సందడి

మేడారం, ప్రభాతవార్త : దేవతలకు చెల్లించే మొక్కుబడులను సమర్పించి దర్శించుకునేందుకు లక్షలాది మంది తరలివస్తున్నారు. ఎటుచూసినా మేడారం వెళ్ళే వాహనాల రోడ్లపై ఆగి ఉండడం కనిపిస్తుంది. ములుగు జిల్లా కేంద్రం నుండి మొదలుకొని పస్ర, తాడ్వాయి, ఏటూరునాగారం, ఐటిడిఏ క్రాస్ రోడ్లలో వాహనాలు నిలుపుకొని అల్పాహారం చేస్తున్నారు. పిల్లాపాపలతో వచ్చిన పర్యాటకులు ఉదయం 6 నుండి 8 గంటలకు బయటి వైపునే అల్పాహారం చేసి మేడారం వెళ్తున్నారు. మేడారం జాతర ప్రాంతాల్లో అల్పాహారం అధిక ధరలకు లభించినందున భక్తులందరూ బయట గ్రామాల్లో లభించే అల్పాహారాన్ని తీసుకుంటున్నారు. ఆదివారం సెలవుదినం కావడం మూలంగా వ్యాపారస్తులు, ఉద్యోగులు, పాఠశాల విద్యార్థులు..

## ఉద్యమ ఆకాంక్ష కోసం పనిచేస్తున్న వారిని... తప్పకుండా గుర్తిస్తాం...



8 లో..

-పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క

ప్రభాతవారప్రతినిధి- హన్మకొండ: ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసే గుర్తింపు లేకున్నా ఉద్యమ ఆకాంక్షల కోసం పనిచేస్తున్న వారిని తప్పకుండా గుర్తిస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభిశృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఆదివారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియంలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క మాట్లాడుతూ బిఆర్ఎస్ 10 యేండ్లలో ఏనాడు ఉద్యమకారులను కలిసింది లేదు వారిని పరామర్శించింది లేదు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్క అమరుడి కుటుంబానికి కూడా న్యాయం జరగలేదన్నారు. ప్రజాయుద్ధ నౌక గద్దర్ను గేటు బయట ఉంచి ప్రగతి భవన్లోకి

## ఖర్చు చేసింది కోట్లల్లో... ప్రయోజనం... శూన్యంలో....

వివరాలు 2 లో..

- అసంపూర్తిగా చెక్‌డ్యామ్ నిర్మాణం
- నీరందక రైతుల ఇబ్బందులు
- అర్ధాంతరంగా గండిపెట్టడంతో నష్టపోయిన రైతులు
- పట్టించుకోని అధికారులు

ప్రభాతవార్త- చెన్నారావుపేట: అభివృద్ధి సంక్షేమానికి నిధులు లేక అల్లాడు తుంటే అందుకు బిన్నంగా చెక్‌డ్యామ్ నిర్మాణం కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేసిన నిధులు నీళ్లపాలై ఫలితం లేకుండా పోయిన దుస్థితి మండలంలోని బోజర్వు



## ప్రజల ఆరోగ్యం, అదే అందరి లక్ష్యం



- -జాతర పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులు
- -500ల మంది కూలీలతో ఎప్పటికప్పుడు క్లీన్
- -34 టీములుగా అధికారులు పనుల పర్యవేక్షణ
- -కార్యదర్శులందరూ పనుల్లో కార్యనిర్వహణ
- -పారిశుద్ధ్య పనులు బాగున్నాయని అబినందించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

వివరాలు 8 లో..

# మేడారం జనసంద్రం..!

**మొదటి పేజీ తరువాయి :**

దైవదర్శనానికి అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఇంకా జాతర నాలుగు రోజులే ఉంది. దేవతలను దర్శనం చేసి వెంటనే తిరుగు ప్రయాణం చేస్తున్నారు. మరికొందరు 21 రోజున బుధవారం జాతరమ్మ రావడం, అదేరోజు గోవిందరాజు, పగిడిద్దరాజు, గద్దెలకు చేరుకోనున్నారు. గురువారం సాయంత్రం చిలకలగుట్ట నుండి సమ్మక్క దేవత గద్దెలకు రానుంది. మూడు రోజుల పాటు జాతర ప్రాంతాల్లోనే విడిది చేసి సమ్మక్క దర్శనం చేసుకునేందుకు ఉంటున్నారు. జాతర ప్రాంతం పరిసరాలన్ని భక్తజనమే. జాతర ప్రాంతం పరిసరాలలో భక్తజనమే ఉంటు న్నారు. దూర ప్రాంతాల నుండి ట్రాక్టర్లు, ఎడ్లబండ్లలో వచ్చేది. కరీంనగర్, మహబూబ్‌నగర్, కాళేశ్వరం, చొప్పదండి, ఈ ప్రాంతాల నుండి వందల మంది ఎడ్లబండ్లలో మేడారం చేసుకోనున్నారు. 21వ రోజున ఉదయం కాల్వపల్లి, బయ్యక్కపేట, దొడ్ల, కొండాయి మీదుగా ఊరట్టం చేరుకుని మేడారం వచ్చేది. ముందుగానే రాకపోకలు సాగేటివి. ఎడ్లబండ్లలలో వచ్చిన



వాళ్ళంతా దైవదర్శనం చేసుకుని మేడారం సమీపంలోని శివరాంసాగర్ చెరువు వైపున చెట్ల కిందే విడిది చేసేది. రెండు రోజుల పాటు ఉండి శనివారం తిరుగు ప్రయాణం అయ్యేది.

**-పస్ర నుండి నార్లాపురం, చింతలక్రాస్ వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు**

పట్టణాలు, పొరుగు రాష్ట్రాల నుండి మేడారం వచ్చే పర్యాటకులు వాహనాలలో వస్తున్నారు. పస్ర నుండి నార్లాపురం, చింతల క్రాస్ వరకు ఇబ్బందులు కలుగుతున్నాయి. రోడ్డుపై మూడు లైన్‌లలో వాహనాలు వెళ్తున్నాయి. ఈ రహదారిలో ఎక్కడ వాహనం ఆగినా వందల వాహనాలు నిలిచి పోతున్నాయి. ప్రైవేటు వాహనాలన్ని ఇటువైపు గానే పంపిస్తున్నారు. ఈ క్రమంలో పర్యాటకుల రద్దీ పెరుగుతుంది. ఇక్కడే ఈ విధంగా ఉంటే ఇక్కడి



నుండి జంపన్నవాగు వరకు వెళ్ళేందుకు రెండు వాగులు ఉన్నాయి. చింతల క్రాస్ నుండి కాజ్వేమీదుగా పడిగాపురం ద్వారా జంపన్నవాగుకు వెళ్ళవచ్చు. మరొక దారి కొత్తూరు దాటగానే జంపన్నవాగు వెళ్ళవచ్చు. ఈ దారులన్ని భక్తుల రద్దీతో నిండిపోతున్నాయి. కానీ వాహనాలు నిలిచిపోతే గంటల తరబడి భక్తులు పడే ఇబ్బందులను పరిశీలించే నాధుడే కరువయ్యాడు. పోలీసులు కూడా పట్టించుకోవడం లేదంటున్నారు.



## విద్యార్థులు ప్రజాప్రతినిధులుగా పాత్ర మేడారం జాతరపై సమిక్ష

*కొత్తగూడ ఫిబ్రవరి 17 ప్రభాతవార్త*

మెడారం మహాజాతర పై మాదిరి ఎకో ఫ్రెండ్లీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఓటాయి 8వ. 9వ తరతగతుల విద్యార్థిని,విద్యార్థులు 4 బృంధాలుగా ఏర్పడి ఒకటి అధికార పక్షం,అధికారులు,ప్రతిపక్షం,ప్రింట్ మీడియా గా నటిస్తూ ఈ నెల 21 నుండి 24 వరకు జరిగే మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతర ను కాలుష్య రహిత,పర్యావరణహితమైన, ఎకో ఫ్రెండ్లీ జాతరగా ఎలా నిర్వహించాలని, జాతరకు వచ్చే కోట్లాది భక్తులకు,రవాణా సౌకర్యాలు,త్రాగునీరు, మరుగుదొడ్లు, మూత్ర శాలలు, స్నాగట్టాల శుభ్రత, ప్లాస్టిక్ కవర్ల వినియోగంనిషేధం,చెత్త సేకరణ తరలింపు దారిలో నీటి లభ్యత,రద్దీ నిర్వహణ, మాంసాహార వ్యర్థాల నిర్వహణ, రద్దీ సమయంలో తీసుకోవల్సిన జాగ్రత్తలు, పర్యావరణ పరమైన చర్యలు, జాగ్రత్తలపై చర్చ విద్యార్థులతో జరిగింది.ఇందులో ములుగు జిల్లా కలెక్టర్‌గా డి కార్తిక్, ఎమ్మెల్యే మరియ పంచాయితీ రాజ్,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సాత్విక, జిల్లా పరిషత్ చైర్పర్స న్ గా రమ్యశ్రీ, దేవాదాయ శాఖ మంత్రి గా అంజలి, జడ్పీ వైస్ చైర్మన్ గా పవన్, యంపిగా నాగచైతన్య,ప్రతి పక్ష నేతలుగా విష్ణువర్ధన్,తదితర విద్యార్థులు చాలా



చక్కగా వారి వారి పాత్రలకు న్యాయం చేశారని ఇట్టి మోడల్ పర్యావరణ డ్రామాను విజయ వంతం చేసిన ఓటాయి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆరోజ రమాదేవి ఆధ్వర్యంలో చేయడం జరిగిందని వన ప్రేమి,గ్రీన్ మ్యాన్ డాక్టర్ పులుసం సాంబయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండలం నోడల్ అధికారి గుమ్మడి లక్ష్మినారాయణ,డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు నెల్లుట్ల భాస్కర్, సుమన్, అజ్మీరా కోటి,దశరథ్‌కుమార్, రాజు, రమేష్,వ ి్మత,ప్ర భాకర్,మధన్‌మోహన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ వాసుల సమస్యలను పరిష్కరించాల్చి

*కొత్తగూడ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*

ఏజెన్సీ వాసుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి అన్నారు.ఆదివారం మండలంలోని వేలుబెల్లి గ్రామంలో సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ అభివృద్ధి కి ఆమడ దూరంలో నెట్టివేయబడిన ఉమ్మడి కొత్తగూడ మండలంలోని ఆదివాసీ గిర్జన గూడాలు అనేక సమస్యల వలయంలో కొట్టుబిట్టాడుతూ వర్షాధారిత పంటల పై ఆధార పడి చాలి చాలని ఆర్థిక స్థోమతతో కాలం వెళ్ళదీస్తున్న ఆదివాసీ, ఆదివాసేతర జనజీవనం అనేక పర్యాయాలు ములుగు ఎమ్మెల్యేగ కొనసాగిన సీతక్క మంత్రి హోదాలో కొత్తగూడ,గంగారం మండలాల పర్యాటనకు వస్తున్న సందర్భంగా ఈ సమస్యలను పరిష్కరించాలి డిమాండ్ చేశారు.కొత్తగూడ మండలంలో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు లేక ప్రజలకు ఆధికార యంత్రాగం సరైన సమయంలో అందుబాటులో లేకపోవడం తో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు.విద్యాలయాలు కూడ సరైన వసతులు లేక విద్యార్థిని విద్యార్థులు నాణ్యమైన విద్యను అందుకోలేక పోతున్నారని అన్నారు.పాఠశాలను సుందరీకరణ చేసి మౌళిక వసతులు కల్పించాలని అన్నారు.పిహెచ్ సిలో హెల్త్ సెంటర్ లు ప్రజలకు వైద్య సదుపాయం అందించడంలో ప్రేక్షకపాత్ర వహిస్తున్నాయని అన్నారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో సరైన సిబ్బంది లేక ఉన్న సిబ్బంది సక్రమంగా విధులకు హాజరు కాకుండా ఉంటున్నారని యంసిహెచ్ సిబ్బంది నామ మాత్రపు విధులను నిర్వర్తిస్తూన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో సిద్దబోయిన లక్ష్మినారాయణ, జీవన్, దారం వీరస్వామి, మంకిడి లక్ష్మిపతి, దనుసరి వెంకటేష్, శరత్, సారయ్య, రామయ్య, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



## సిసిరోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే మరళినాయక్

*ఇనుగుర్తి,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త*



మండలంలోని కోమటిపల్లి గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ నూతన సిసిరోడ్డు పనులను ఆదివారం ప్రారంభించారు.అనంతరం ఇటీవల మృతిచెందిన మేఖల వెంకన్న యాదవ్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందచేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రేస్ పార్టీ మండల,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రహదారిపై ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు

### వరంగల్ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ శ్రీధర్

*పోచమ్మ మైదాన్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త*




మేడారం జాతరను దృష్టిలో ఉంచుకుని సిపి ఆదేశాల మేరకు వరంగల్ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ శ్రీధర్ నేతృత్వంలో ఆదివారం ఉదయం వరంగల్ పట్టణంలోని మేదరవాడ పరిధిలో గల ప్రధాన రహదారి పక్కన నాలావద్ద రోడ్డు ప్రమాదాలు వేగాన్ని నియంత్రించేందుకు గాను ముందస్తు చర్యల్లో భాగంగా స్టిక్కర్లతో కూడిన సిమెంట్ బ్రిక్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడారం జాతరకు వెళ్లే వాహనాల డ్రైవర్లు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ సమయ స్పూర్తితో వ్యవహరించి వేగం కన్నా ప్రాణం మిన్న అని కావున వాహన డ్రైవర్లు వాహనాన్ని నిదానంగా నడపాలని తగు సూచనలు ఇవ్వాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ రవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన డా.జన్ను పరంజ్యోతి

*పోచమ్మ మైదాన్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త*



మన అమెరికా తెలుగు సంఘం (మాటా) వారి ఆధ్వర్యంలో అశాలపెల్లి గ్రామంలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషి జీవితంలో ఆరోగ్యం అనేది ఎంతో విలువైనది, దానిని మనం కాపాడుకోవడం మనకు ఎంతో ముఖ్యమని వారు తెలిపారు. అలాగే మాటాల టీం వారు ఈ వైద్య సేవా కార్యక్రమాలు ఇక ముందు మరిన్ని శిబిరాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. అనంతరం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న మాటా టీం వారిని డా.జన్ను పరంజ్యోతి అభినందించారు.

## టాలెంట్ టెస్టు విజేత తేజస్వనీ

*కేసముద్రం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త*

మండల కేంద్రంలో నిర్వహించిన సైన్సు టాలెంట్ టెస్టులో మండ లంలోని కల్వల పాఠశాలలో 9వ తరగ తి చదువుతున్న తేజస్వనీ మొదటి స్థానంలో నిలిచినట్లు ఎచ్ఎం బండారు నరేందర్ తెలిపారు. తేజస్వనీ ఈ నెల 20న జిల్లా స్థాయి టాలెంట్ టెస్టులో పాల్గొంటుందని తెలిపారు.తేజస్వనీని పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించింది.

# జనగామ వార్త



## జాతీయస్థాయి కరాటేపోటీలో ప్రతిభ చూపిన జనగామ విద్యార్థులు

*జనగామ టౌన్, ఫిబ్రవరి18 ప్రభాతవార్త :*



రుద్రమదేవి షాటోకాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్ యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో నాల్గవ జాతీయస్థాయి కరాటే పోటీలలో జనగామకు చెందిన విక్టరీ షాటోకాన్ కరాటే అకాడమీ విద్యార్థులు వివిధ విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పలు పథకాలు కైవసం చేసుకున్నారు. పథకాలు గెలుపొందిన విద్యార్థులలో 37మంది గోల్డ్‌మెడల్ సాధించగా ఆరు రజిత, మూడు కాంస్య పథకాలు సాధించారు. పథకాలు సాధించిన విద్యార్థులను ఆర్గనైజర్ రవి,లక్ష్మీ సామ్రాజ్యం, విక్టరీ షాటోకాన్ కరాటే ఇండియా చీఫ్ రంగు మల్లికార్జున్‌గౌడ్, సీనియర్ కరాటే మాస్టర్స్ బాబురావు, శివకోటి, కరాటే కోచ్ ఓరుగంటి సంతోష్‌కుమార్, ఎస్ఓ రాణి, పీఈటీ మాధవి తదితరులు విద్యార్థులను అభినందించారు.

## వృద్ధాశ్రమం నిర్వహణ-స్వచ్ఛందసేవా సంస్థల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

*జనగామ టౌన్, ఫిబ్రవరి18 ప్రభాతవార్త :*

వృద్ధాశ్రమం నిర్వహణకై సహా భాగస్వామ్యంతో స్వచ్ఛందసేవా సంస్థల కొరకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జనగామ జిల్లా పరిధిలో వృద్ధుల వసతిగృహం నిర్వహణ, సేవలు అందించడానికై స్వచ్ఛంద సంస్థల సహా భాగస్వామ్యంకోసం ఆసక్తిగల, ఆర్థిక పరిపుష్టి కలిగి నిర్వహణలో 25శాతం నిధులు భరించే శక్తిగల నమోదిత స్వచ్ఛంద సంస్థల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తులను పూర్తి వివరాలతో ఈనెల 20వ తేదీ వరకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సమర్పించాలని, ఇతర వివరాలకు జనగామ జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంను సంప్రదించాలని తెలిపారు.

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

*తరిగొప్పుల, ఫిబ్రవరి18 ప్రభాతవార్త :*

మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన ఇరుమల్ల కోటిలింగం అనే వ్యక్తి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్‌షాపు నిర్వహిస్తున్నాడనే సమాచారంతో ఎస్ఐ అయ్యల శ్వేత శనివారం రాత్రి దాడి నిర్వహించారు. దాడిలో బెల్ట్‌షాపు నుంచి కింగ్‌ఫిషర్ లైట్‌బీర్లు ఆరు, స్ట్రాంగ్ బీర్లు ఏడు, ఫుల్‌బాటిల్స్ మూడు, క్వార్టర్ బాటిల్స్ 32 స్వాధీనం చేసుకోవడం జరిగిందని, వాటి విలువ సుమారు రూ.8,590 ఉంటుందన్నారు. మద్యాన్ని సీజ్‌చేసి బెల్టుషాపు నిర్వాహకుడిపై కేసునమోదు చేశామని, గ్రామాలలో నిబంధనలకు విరుద్ధంగా బెల్టుషాపులు నిర్వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.



## పేదింటి ఆడబిడ్డకు ఆర్థికసాయం

*తరిగొప్పుల, ఫిబ్రవరి18 ప్రభాతవార్త :*



తరిగొప్పుల మండలకేంద్రంలోని అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన బండరాజు సోదరి వివాహానికి ఆదివారం రెయిన్‌బో యూత్ అధ్యక్షుడు అంకం రాజు, సభ్యులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి కానుకగా రూ.5,016 చెక్కును అందచేశారు. ఈకార్యక్రమంలో సభ్యులు మంచినీళ్ల రాజుకుమార్, హరిప్రసాద్, రాజు, అక్తర్, తరుణ్, రాజకుమార్, మాల మహానాడు జాతీయ ప్రధానకార్యదర్శి బైరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపల్లిలో మేడారం బస్సుల పాయింట్ ఏర్పాటు చేయాలి



*రఘునాథపల్లి, ఫిబ్రవరి18 ప్రభాతవార్త :*

మేడారం వెళ్లే భక్తుల సౌకర్యార్థం కోసం రఘునాథపల్లి బస్టాండ్‌లో పాయింట్ ఏర్పాటు చేయాలని సర్పంచ్‌ల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు పోకల శివకుమార్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ గతంలో మేడారం వెళ్లే భక్తులకోసం మండలకేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో జనగామ డిపోకు చెందిన బస్సులను ఇక్కడే నిలిపి మేడారం తరలించేవారని గుర్తు చేశారు. రఘునాథపల్లి మండలం చాలా పెద్దమండలం అని, ఈ మండలం కింద 36గ్రామపంచాయతీలు ఉంటాయని, దీనిని దృష్టిలో పెట్టుకుని మేడారం వెళ్లేందుకు బస్సుల సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. ప్రయాణీకులకు తన సొంత ఖర్చులతో తాగునీటి సదుపాయం, నిల్వ నీడలు ఏర్పాటు చేస్తామని శివకుమార్ హామీ ఇచ్చారు. అనంతరం పలువురి నాయకులతో కలిసి జనగామ డిపో మేనేజర్ జ్యోత్స్నకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు దుబ్బాక నాగేష్, మాజీ ఉపసర్పంచ్ యాదవ్, నాయకులు పోరెడ్డి రాఘవరెడ్డి, శాతవాసి రాములు, పల్లపు మురళి, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసహాయం

*బచ్చన్నపేట, ఫిబ్రవరి18 ప్రభాతవార్త :*



మండలంలోని బసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బాలగోని పర్శరాములు మృతిచెందగా ఆ కుటుంబానికి బచ్చన్నపేటలో ఎస్ఎస్సీ మిలీనియం బ్యాచ్ మిత్రులు సహాయనిధి తరుపున ఆ కుటుంబానికి అండగా నిలవాలని గతంలో స్నేహితులందరు కలిసి ఏర్పాటు చేసుకున్న శాశ్వత సహాయ నిధి నుంచి పరశురాములు కుమార్తె పవిత్ర పేరుమీద రూ.50వేలు పిక్స్‌డ్ డిపాజిట్‌చేసి బాండ్‌ను ఆదివారం వారి కుటుంబ సభ్యులకు అందచేశారు. రాబోయే రోజుల్లో కూడా ఆ కుటుంబానికి అండగా ఉంటామని అధ్యక్షుడు వెంకటేశ్ తెలిపారు. కార్యక్రమంలో సహాయనిధి కమిటీ అధ్యక్షులు మదూరి వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి నీల కుమారస్వామి, కోశాధికారి బొమ్మెన శ్రీనివాస్, బ్యాంకు వ్యవహారాల ఇన్‌చార్జి వేముల గణేష్, ఉపాధ్యక్షుడు కొత్త శ్రీనివాస్, కార్యదర్శులు కుడికాల సతీష్, బుర్ర శ్రీనివాస్, రావుల ఉపేందర్, బొమ్మెన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసహాయం

*పాలకుర్తి, ఫిబ్రవరి18 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలం వల్మీడి గ్రామానికి చెందిన రామరాజు యాదగిరి ఆర్‌టీసీ డ్రైవర్‌గా పనిచేస్తూ ఇటీవల జరిగిన ప్రమాదంలో హన్మకొండలో మరణించడంతో ఆ గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు, మిత్రులు యాదగిరి కుటుంబానికి రూ.50వేలు ఆర్థికసాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు సిద్దార్థ విద్యాలయం కరస్పాండెంట్ జక్కుల రవీందర్, వీరమల్ల బాబయ్య, దోకురు రాజయ్య, దోకురు రాములు, దోకురు సైదులు, వీరమల్ల రంజిత్, తండ మల్లయ్య, పోతుగంటి నర్సయ్య, కాసర్ల యాదగిరి, నీరటి వేణు, కొండగణేష్, కూటికంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని జంతువు దాడిలో లేగదూడల మృతి

*తరిగొప్పుల, ఫిబ్రవరి18 ప్రభాతవార్త :*



గుర్తు తెలియని జంతువు దాడిలో లేగదూడలు మృతిచెందిన ఘటన మండలంలో శనివారం చోటుచేసుకుంది. అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన మంచినీళ్ల ప్రభాకర్, సోలిపురం గ్రామానికి చెందిన నందనబోయిన నవీన్ అనే రైతులు శనివారం రోజువారిగా బావివద్ద పనులు పూర్తిచేసుకుని పశువులను పాకలో కట్టివేసి ఉదయం పాలు పిండేందుకు వెళ్లిచూడగా లేగదూడలు అర్ధరాత్రి గుర్తుతెలియని జంతువు దాడిలో మరణించినట్లు తెలిపారు. ఇంతకుముందు కూడా మండలంలో అధికసంఖ్యలో లేగదూడలు మృతిచెందాయి. చంపేస్తున్న జంతువు హైన అని అనుమానం ఉన్నప్పటికీ ఏ ఒక్క అధికారి పట్టించుకునే పాపాన పోలేదని, చూసీ చూడనట్లు వదిలేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజాప్రనతినిధులు, సంబంధిత అధికారులు చొరవ తీసుకుని సమస్య పరిష్కరించాలని రైతులు తమ ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

## తెలుగు భాషయొక్క ఉన్నతి కొరకు పోరాడిన కాళోజి

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి18 ప్రభాతవార్త :*




కమ్యూనిటీ హాల్ సుబేదారిలో డార్క్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజెస్ ఆర్థిక సహాయంతో తెలుగు సాహిత్యంపై తెలుగు భాష యొక్క ఔన్నత్యం సదస్సును ఆదివారం షరీఫ్ ఉన్నీసా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య హాజరై మాట్లాడుతూ తెలుగు భాష ప్రాముఖ్యతను గొప్పతనాన్ని కాళోజీ తెలుగు సాహిత్యానికి చేసిన సేవను కొనియాడారు. మాతృభాషను తెలుగుభాషను మనమే రక్షించుకోవాలని తెలిపారు. పరభాష మోజులోపడి మాతృభాషను మరువకూడదని, మాతృభాష అంటే అమ్మ భాష అని తెలిపారు. డాక్టర్ కర్ర సదాశివ్ మాట్లాడుతూ తెలుగు భాషను పద్య, గద్య భాష మాండలికాలలో ఉన్న మాధుర్యాన్ని తెలిపారు. డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్ మాట్లాడుతూ కాళోజి నారాయణరావు జీవిత చరిత్రను, కాళోజి తెలంగాణ ఉద్యమంలో చేసిన పాత్రను తెలుగు సాహిత్యానికి ప్రజాకవిగా కాళోజీ చేసిన దానిని వివరించారు. అనిల్ చందర్‌రావు పరశురాం, కుమారస్వామి, డార్కస్ ఎన్జీవో బాధ్యులు సుధాకర్ మాట్లాడారు. సదస్సుకు పెద్దసంఖ్యలో మహిళలు, పురుషులు, విద్యార్థులు హాజరయ్యారు.

## ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని కలిసిన రంజిత్‌రెడ్డి

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి18 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడుగా నియమితులైన వేం నరేందర్‌రెడ్డిని కేయూ ఉద్యమ కారుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వీరమల్ల రంజిత్‌రెడ్డి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలియచేశారు.

# గట్టమ్మ సాక్షిగా గతుకుల ప్రదేశం

**గట్టమ్మ పరిసరాల్లో బండరాళ్లు**
**మొరం కూడా పోయని అధికారులు**
**భక్తుల ఇబ్బందులు పట్టించుకోని వైనం**

*ములుగు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :*

మేడారం సందర్భంగా వచ్చే భక్తులకు గట్టమ్మ దేవాలయం వద్ద గతుకుల ప్రదేశం కారణంగా నానా ఇబ్బందులు పడుతున్నారు. గట్టమ్మ దేవాలయం పరిసరాల్లో మొరం పోయించి చదును చేయాల్సిన అధికారులు అవేమి పట్టించుకోలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సుమారు నెల రోజులుగా వివిధ ప్రాంతాల నుండి లక్షలాది మంది భక్తులు మేడారం శ్రీ సమ్మక్క సారక్క దర్శనానికి వస్తున్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ దర్శనాలకు వచ్చే భక్తులు మొదట ములుగు సమీపంలోని గట్టమ్మ తల్లిని దర్శించు కుంటారు. ఆ తరువాతనే మేడారం వెళ్లి తల్లులను దర్శించుకొని మొక్కులు చెల్లించు కుంటారు. అయితే దర్శనానికి వచ్చిన భక్తులు దేవాలయం పరిసరాల్లో చిరుదు కాణాలు, మరుగు దొడ్లు, డ్రింకింగ్ వాటర్ ప్రదేశాలతో పాటు వాహ నాలు నిలిపే ప్రదేశాల్లో పెద్ద పెద్ద



బండరాళ్లు ఉండటంతో ఇబ్బంది పడుతున్నారు. పిల్లా పాపలతో వచ్చే భక్తుల కాళ్లకు అక్కడ ఉన్న రాళ్లు తగిలి గాయాలపా లవుతున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకో



వాల్సిన సంబంధిత అధికారులు ఎందుకు పట్టించు కోవడం లేదని, వారి కళ్లకు ఈ రాళ్ల రప్పలు కని పించడం లేదా అని ప్రశ్నిస్తున్నారు. ఇప్ప టికైనా జిల్లా స్థాయి ఉన్నతాధికారులు స్పందించి వెంటనే మొరం పోయించి దేవాలయం పరిస రాలను చదును చేయించాలని, పెద్ద పెద్ద బండరాళ్లను తొలగించాలని పలువురు కోరుతున్నారు.

# మేడారంలో ప్రారంభమైన హెలికాప్టర్ సేవలు

**-జాతరకు ముందస్తుగానే**
**ఆకాశంలో విహరించే సౌకర్యం**
**-హన్మకొండ సెయింట్**
**గ్యాబ్రియల్ స్కూల్ మైదానం నుండి**
**-మేడారంలోని గద్దెల సమీపం**
**వద్ద గల హెలిప్యాడ్‌కు..**
**-సౌకర్యాన్ని కల్పించిన పర్యాటక**
**అధికారులు**

*మేడారం, ప్రభాతవార్త :*

గత జాతరలా కాకుండా ఈ సారి జరిగే మేడారం జాతరకు భక్తుల కోసం ముందస్తుగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హెలికాప్టర్ సేవలను అందించుటకు చర్యలు చేపట్టారు. ఇందుకోసం



పర్యాటక శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రెండు రోజుల పాటు మేడారాన్ని సంద ర్శించిన పర్యాటక శాఖ అధికారులు హెలికాప్టర్ దిగేందుకు జిల్లా కలెక్టర్ పరిశీలించిన హెలిప్యాడ్ ప్రాంతాన్ని శుభ్రం చేయించారు. గద్దెల సమీపంలో గల ప్రభుత్వ భూమిలో మూడు హెలిప్యాడ్‌లను ఏర్పాటు చేసి హెలికాప్టర్ దిగేందుకు అనుకూలంగా పనులను చేయించారు. ఈ సారి జాతరకు భక్తుల సౌకర్యార్థం హెలి కాప్టర్‌ను ముందస్తుగానే వినియోగించనున్నట్లు తెలిపారు. పొరుగు దేశాల నుండి, పొరుగు రాష్ట్రాల నుండి హైద్రాబాద్‌కు వచ్చిన పర్యా టకులు నేరుగా హన్మకొండలోని సెయింట్ గ్యాబ్రియల్ స్కూల్ ఆవరణకు చేరుకో వాలని అన్నారు. హెలికాప్టర్ సర్వీసులను అందించే సమయాలను తెలిపారు. ఉదయం 9 గంటల, మధ్యాహ్నం 1, సాయంత్రం 4 గంటలు ఈ సమయాలలో హన్మకొండ నుండి మేడారానికి భక్తులను చేరవేస్తుందని అన్నారు. అంతేకాకుండా హన్మకొండ నుండి ఒక్కొక్క ప్యాసింజర్‌కు వెళ్ళి రావడానికి వీఐపీ దర్శనం రూ.2899లు, ఏరియల్ సర్వే గద్దెలపైన రెండు రౌండ్లు తిరిగేందుకు రూ.4,800ల టిక్కెట్ చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. హెలికాప్టర్ సేవలు ఆదివారం నుండి ప్రారంభం అయినందున జాతర ముగిసే వరకు సౌకర్యాన్ని కల్పించనున్నట్లు పర్యాటక శాఖ అధికారి వాసుదేవ్ తెలిపారు.

# ఖర్చు చేసింది కోట్లల్లో, ప్రయోజనం శూన్యంలో..

**మొదటి పేజి తరువాయి :**

గ్రామశివారు జగ్గుతండా సమీపంలో నెలకొంది. స్థానిక రైతులు, బాదితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పాఖాల వట్టెవాగులో వృదాగా పోతున్న నీటిని కాపాడుకునేందుకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం చెక్ డ్యామ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఇందుకు రూపాయలు సుమారు 3కోట్ల 55లక్షలు మంజూరి చేసింది. ఈ చెక్ డ్యామ్ నిర్మాణంతో ఖానాపురం మండలం ధర్మరావుపేట జగ్గుతండాలను కలుపుతూ నిర్మాణం కావాల్సి ఉంది. దీంతో సుమారు మూడు ఎకరాల ఆయకట్టుకు రెండు పంటలకు సరిపడా సాగు జలాలు అందుబాటులోకి రానున్నాయి. చెక్‌డ్యామ్ మంజూరి, నిర్మాణంతో సంతోషించిన రెండు మండలాల రైతుల ఆశలపై వరద నీళ్ల చల్లినట్లయింది.

-గండి కొట్టడంతో నష్టపోయిన రైతులు....

కాగా గత రెండు సంవత్సరాల క్రితం చెక్‌డ్యామ్ నిర్మాణ పనులు చేపట్టగా చెక్‌డ్యామ్ నిర్మాణ పనులు పూర్తిదశకు చేరుకున్నాయి. కాగా గత వర్షాకాలంలో వరద తాకిడి పెరిగిపోయి నీళ్లు పెద్ద ఎత్తున చేరుకున్నాయి. కాగా అంతేగాక ఈ చెక్‌డ్యామ్ నిర్మాణానికి పైభాగంలో పాపయ్యపేట గ్రామ శివారులో మరో చెక్‌డ్యామ్ నిర్మాణ పనులు చేపట్టారు. దానిని కాపాడుకునేందుకు చేసిన ప్రయత్నంలో ఈ చెక్ డ్యామ్‌ను అర్ధాంతరంగా రాత్రికి రాత్రే యంత్రాల సహాయంతో గండిపెట్టారని వారు పేర్కొన్నారు. పూర్తయిన చెక్‌డ్యామ్‌ను కాపాడుకోవాల్సింది పోయి గండి పెట్టడంతో చెంతనే ఉన్న సుమారు రెండు ఎకరాల్లో పంట భూముల్లో కోతకు గురయ్యాయన్నారు. అంతేగాక ఈ వాగు వెంట ఉన్నటువంటి సుమారు 10మంది రైతుల విద్యుత్ మోటర్లు వరద తాకిడికి నేటికి బురదలోనే కూరుకుపోయాయన్నారు. ఇలా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం అధికారుల ముందుచూపు లేకపోవడంతో తాము తీవ్రంగా నష్టపోయామని రైతులు వాపోతున్నారు.

**-కాంట్రాక్టర్ నిర్లక్ష్యం పట్టించుకోని అధికారులు**

కాగా రైతుల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం మంజూరి చేసిన చెక్‌డ్యామ్ నిర్మాణంలో సంబంధిత కాంట్రాక్టర్ అధికారుల నిర్లక్ష్యం




అలసత్వం కనిపిస్తుందని రైతులు ఆరోపిస్తుందన్నారు. సరైన పర్యవేక్షణ లేక ఇష్టారాజ్యంగా వ్యవహరించిందంటున్నారు. రెండు పంటలకు సాగునీటిని అందించే చెక్ డ్యామ్ నేటికి కోతకు గురై నిరూపయోగంగా దర్శనమిస్తుందంటున్నారు. దీనిపై అధికారులకు పలుమార్లు చెప్పినా పట్టించుకోవడం లేదంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ఈ వేసవి కాలంలోనే గండిని పూర్చి నిర్మాణ పనులు పూర్తి చేయాలని రైతులు కోరుతున్నారు. అలాగే భూములు, విద్యుత్ మోటర్లు కోల్పోయిన రైతులను ఆదుకోవాలన్నారు.



## రోడ్డు ప్రమాదాల నివారణ మనందరి బాధ్యత

**ములుగులో ప్రమాదాల నివారణకు ఏర్పాటు**
**చేసిన బారికేడ్లను తొలగిస్తున్న వాహనచోదకులు**
**ప్రమాదాల నివారణ బాధ్యత పోలీసుల ఒక్కరిదే కాదు**
**సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పోరిక రాహుల్ నాయక్**

*ములుగు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :*



రోడ్డు ప్రమాదాల నివారణ పోలీసుల ఒక్కరిదే బాధ్యత కాదని, ప్రజలందరి బాధ్యత అని సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పోరిక రాహుల్ నాయక్ అన్నారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద జాతరగా పేరు ప్రతిష్టలు గావిస్తున్న శ్రీ సమ్మక్క సారక్క జాతర జరుగుతున్న దృష్ట్యా ములుగు జాతీయ రహదారి 163 పైన ప్రమాదాలు అధికంగా జరుగుతున్నందున పోలీసులు ప్రమాదాల నివారణ కోసం వన్ వే చేయడం కోసం ఏరియా ఆసుపత్రి, బస్టాండ్ సమీపంలో కలెక్టర్ ఆఫీసకు వెళ్లే మార్గాల వద్ద యూటర్న్ తీసుకునే ప్రదేశాలలో వాటిని బారికేడ్‌లతో మూసివేశారు. అయినప్పటికీ వాహనదారులు వాటిని ప్రక్కకు నెట్టేసి ప్రమాదాలకు గరయ్యే విధంగా వెళ్తున్నారు. ఏరియా సమీపంలో శనివారం రాత్రి జరిగిన ప్రమాదంలో ఒక హెడ్ కానిస్టేబుల్ చనిపోవడం జరిగిందని అన్నారు. ఇప్పటికైనా ప్రజలు స్పందించి రోడ్డు ప్రమాదాల నివారణకు తమ వంతుగా కృషిచేయాలని రాహుల్ నాయక్ పిలుపునిచ్చారు.

## సమస్యల వలయంలో ఎస్సీ బాలికల వసతి గృహం

**-ఎస్సీ బాలికల వసతి గృహాన్ని సందర్శించిన**
**విద్యార్థి, ప్రజా సంఘాల నేతలు**

*నర్సంపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త*



నర్సంపేట ఎస్సీ బాలికల వసతి గృహంలో అనేక సమస్య లతో విద్యార్థులు విలవిలా డుతు న్నారని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య, ఏఐఎఫ్ డిడబ్ల్యు, అఖిల భారత ప్రజాతంత్ర్య విద్యార్థి సమాఖ్య ఏఐఎఫ్‌డిఎస్ నాయకులు అన్నారు.ఆదివారం నర్సంపేటలోని ఎస్సీ బాలికల వసతి గృహాన్ని సంద ర్శించారు.ఈ సందర్భంగా మహిళా సమైఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగాల రాగసుధ, ప్రజా సంఘాల నేతలు కొత్తకొండ రాజమౌళి, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు మార్త నాగరాజు మాట్లాడుతూ బాలికల వసతి గృహంలో అనేక సమస్యలు తీష్టవేశాయని, బాత్రూమ్స్ సరిగా లేక బాలికలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు.నీటి సౌకర్యం సరిగా లేకపోవడం మూలంగా కాల కృత్యాలు తీర్చుకోవడానికి, స్నానాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే నూతన అద్దె భవనంలోకి తరలించాలని వారు డిమండ్ చేశారు.ప్రతి హాస్టల్లో ఒక దోబీని నియ మించాలని, అదేవిధంగా పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్,కాస్మోటిక్ చార్జీలు పెంచాలన్నారు.

## నూతన వదూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

*నెక్కొండ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త*



మండలం లోని వెంకటాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొండపల్లి సురేందర్ కుమార్తె వైష్ణవి- కార్తిక్‌ల వివా హానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వదూవరులను ఆశీర్వదించారు. వారి వెంట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి శివకుమార్, జిల్లా ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రాచకొండ రగు, జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు లావుడ్య తిరుమల్‌నాయక్, మండల కాంగ్రెష్ నాయకులు కుసుమ చెన్నకేశవులు కొల్లి సుబ్బారెడ్డి, కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల మైపాల్‌రెడ్డి వెంకటాపురం కాంగ్రెస్ నాయకులు సత్యం, బండారి అనిల్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి

ఖానాపురం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



ఖానాపూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తక్కళ్ళపెల్లి కృష్ణ-పద్మ దంపతుల కూతురు వివాహానికి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వధూవరులను సాయిప్రసన్న మహేష్‌లను ఆశీర్వదించారు. అదేవిధంగా ధర్మరావుపేట గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు కొనుకటి ప్రభాకర్ రెడ్డి-కవిత దంపతుల కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులు అక్షయ రెడ్డి అఖిల్ రెడ్డిలను ఆశీర్వదించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యడ్ల జగన్మోహన్ రెడ్డి, తోట శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పాలాయి శ్రీనివాస్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు వేములపల్లి వెంకటప్రసాద్ రావు, దుగ్గొండి బండల పార్టీ అధ్యక్షులు ఎర్రల బాబు, నాయకులు కమాలుద్దీన్, సుధన్, శ్యామ రవిలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## భర్తను చంపిన భార్య కేసులో ఐదుగురు అరెస్టు

దుగ్గొండి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త




దుగ్గొండి మండలం మైసంపల్లి గ్రామానికి చెందిన జెరిపోతుల రాజు హత్య కేసులో భార్య లక్ష్మితో పాటు మరో నలుగురిని అరెస్టు చేసినట్లు దుగ్గొండి సిఐ శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం జెరిపోతుల రాజు హత్యకు సంబందించిన వివరాలను వెల్లడించారు. మైసంపల్లి గ్రామానికి చెందిన రాజు సమ్మక్క సారక్క పండుగను చేసుకునే క్రమంలో మృతుడు రాజు అధికంగా మద్యం సేవించి కుటుంబ సభ్యులపై అసభ్యంగా బూతు తిడుతూ వేదింపులకు గురి చేయడంతో భార్య లక్ష్మి చిన్న కుమారుడు సూర్య మాధవి అల్లుడు రాజేష్‌లు కలిసి వైర్ సహాయంతో ఉరివేశారని వెల్లడించారు. ఈ సందర్భంగా నింధితులు ఐదుగురు మైసంపల్లి బ్రిడ్జిపై నుండి వెళుతుండగా అరెస్టు చేసినట్లు సిఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ పరమేష్, పోలీసులు రంజిత్‌లు పాల్గొన్నారు.

## ప్రగతి హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నెక్కొండ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

నెక్కొండలోని ప్రగతి హైస్కూల్‌లో 2003-2004 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు సమ్మేళన కార్యక్రమం స్కూల్ ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. 20 సంవత్సరాల క్రితం విద్యనభ్యాసించిన వారందరు ఒకచోట కలుసుకొని గత మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. విద్య నేర్పిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను సన్మానించారు. పూర్వ విద్యార్థులు మెండె రఘు, అనుముల రాము, కొత్త రమేష్‌రెడ్డి, బోడ మోహన్, కేదారి, రాజ్‌కుమార్, సందీప్, రవికుమార్, దేవేంద్ర, శృతి, అరుణ, ఫర్వీన్, రజిత, శ్రీలత, గౌసియా, ఉపాధ్యా యులు కోడూరి అశోక్‌కుమార్, కదురు సాంబయ్య, విద్యాసాగర్, వెంకట్‌రెడ్డి, యూసిఫ్ అలీ, కర్ణాకర్, రాము, అల్లీ పుష్ప, సంధ్యారాణి, రజిత,లు పాల్గొన్నారు.



## దంపతులకు ఎమ్మెల్యే దొంతి ఆశీర్వాదం

చెన్నారావుపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో నూతన దంపతులను నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆశీర్వదించారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త చెవ్వ వీరలక్ష్మి-యాదగిరిల ఏకైక కుమార్తె రిషిత వివాహం అనిల్‌తో ఆదివారం జరిగింది. ఇందులో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, దుగ్గొండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, మాజీ సర్పంచ్ సిద్దెన రమేష్, కూస వెంకటరెడ్డి, కూస సుదర్శన్‌పటేల్, ఉప్పుల దేవేందర్, యూత్ అధ్యక్షుడు బండి హరీష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గూడ మహేందర్, ఉపాధ్యక్షులు నిలిగొండ సూరయ్య, పెండ్లి రాజేందర్, మధూకర్, పెంతల రాజు, మల్లారెడ్డి, ఐలురెడ్డి, మల్లయ్య, సాయిబాబా తదితరులు ఉన్నారు.

## ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు

చెన్నారావుపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

పంట చేనుపై గడ్డిమందిని కొట్టిన ఇద్దరి వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ లక్ష్మణమూర్తి తెలిపారు. గ్రామానికి చెందిన శామల శాంత అనే మహిళ మొక్కజొన్న పంటను సాగు చేసిందన్నారు. ఇదే గ్రామానికి చీమల కర్ణాకర్-సతీష్‌లు అకారణంగా గడ్డిమందు పిచికారి చేశారన్నారు. దీంతో మొక్కజొన్న పంటకు నష్టం వాటిల్లిందన్నారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇరువురి వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## అదనపు వాటర్‌ట్యాంకుతో తాగునీరందించాలి

గార్ల, ఫిబ్రవరి18 ప్రభాతవార్త:



మండల పరిధి ముత్తితండా గ్రామంలో వేసవిని దృష్టిలో పెట్టుకొని అదనపు వాటర్ ట్యాంకు నిర్మాణం చేపట్టి తాగునీరందించాలని తెలంగాణ గిరిజన సంఘం మండల కార్యదర్శి భూక్య హరినాయక్ ఆదివారం ఒక పత్రికా ప్రకటనలో సంబందిత అధికారులను కోరారు. కోట్యానాయక్ తండా గ్రామపంచాయితీ ముత్తితండాలో 120కి పైగా గిరిజన కుటుంబాలు జీవిస్తున్నారని, తాగునీటి సరఫరా సరిగాలేక ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని తెలిపారు. గత4 సంవత్సరాల క్రితం మిషన్ భగీరథ పథకంలో భాగంగా 20వేల లీటర్ల సామార్థ్యంగల వాటర్ ట్యాంకు నిర్మాణం చేశారని, దీనిద్వారా అందిస్తున్న తాగునీరు గ్రామస్తులకు సరిపోక అవస్థలు పడుతున్నారని ఆవేధన వ్యక్త చేశారు. వెంటనే సంబందిత అధికారులు స్పందించి గ్రామంలో అదనపు వాటర్ ట్యాంకు నిర్మాణం చేపట్టి గిరిజనులకు, పశువులకు సరిపడ నీటిని అందించి ఆదుకోవాలని కోరారు.

## ఆచార్యశ్రీ విద్యాసాగర్ మహరాజ్‌కి జైనమతస్తుల సంతాపం

గార్ల, ఫిబ్రవరి18 ప్రభాతవార్త:



ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం రాజ్‌నంద్‌గావ్ జిల్లా డోంగర్‌ఘర్ లోని చంద్రగిరి తీర్థంలో ప్రఖాత జైనధర్మకర్త ఆచార్య విద్యాసాగర్ మహరాజ్ ఆదివారం తెల్లవారు జామున కన్నుమూశారని తీర్థం ప్రకటించినందుకు మండల కేంద్రంలోని జైనమతస్తులు తమ సంతాపాన్ని ప్రకటించారు. సుమారు55 సంవత్సరాలు మునిదీక్షలో ఉంటు జైనమతాన్ని, నియమాలను చిత్తశుద్ధితో అనుసరించారని వారు పేర్కొన్నారు. ఆద్యాత్మిక శుద్దికోసం స్వచ్చందంగా అమరణ నిరాహరదీక్ష చేసే సల్లేఖనా సాధన ద్వారా ఆయార్యశ్రీ విద్యాసాగర్ మహరాజ్ సమాధి పొందారని తెలిపారు. సంతాపం ప్రకటించిన వారిలో స్థానిక జైనమతస్తులు రావూక విమల్‌కుమార్‌జైన్, విపుల్‌జైన్, మహవీర్‌జైన్, పదంజైన్, ప్రవీణ్‌జైన్, మహేందర్‌జైన్, తదితరులున్నారు.

నర్సంపేట వార్త

## అమెరికాలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

నర్సంపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త




తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 70వ పుట్టినరోజు వేడుకలు ఎన్నారై ప, బిఆర్ఎస్ సెల్ నేత పిన్న భాస్కర్ ఆధ్వర్యంలో డెలావేర్ యూఎస్ఏ నగరంలో బిఆర్ఎస్ యుఎస్ఏ, హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం రక్తదాన శిబరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబారానికి పలువురు బిఆర్ఎస్ కేసీఆర్ సపోర్టర్స్ ముందుకు వచ్చి రక్తదానం చేసి, రక్తదానం ద్వారా నలుగురికి ప్రాణదానం చేసిన వారయ్యారు. ఇంతటి రక్తదాన శిబిరాన్ని సహాయం చేసిన టెల్ మార్వా బ్లడ్ బ్యాంక్ ఆఫ్ డేలా వైర్ సంస్థ భాస్కర్ పిన్న హృదయపూర్వక ధన్యవాదాలు తెలియపరిచారు. తర్వాత అందరూ కలిసి కేసీఆర్‌కి జన్మదిన శుభాకాంక్షలు చెబుతూ కేక్ కట్ చేసిన తర్వాత పండ్లను దానం చేశారు.

## టౌన్ సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంఎస్‌పి పార్టీ ప్రజా సంఘాల ప్రతినిధి బృందం

నర్సంపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



టౌన్ సిఐ రమణమూర్తిని మర్యాదపూర్వకంగా ఎంఎస్‌పి పార్టీ ప్రజా సంఘాల ప్రతినిధి బృందం కలిశారు. నర్సంపేట టౌన్ ఆదివారం దళిత రత్న కల్లెపెల్లి ప్రణయ్ దీప్, మహాజన సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు తడుగుల విజయ్, మహాజన సోషలిస్ట్ పార్టీ నర్సంపేట నియోజకవర్గం అందే రవి, డిబిఆర్‌పి జాతీయ అధ్యక్షులు జలగం రమేష్, డిబిఆర్‌పిఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు జన్ను సాంబయ్య, రిపబ్లిక్ పార్టీ ఆఫ్ తెలంగాణ బొజ్జ తారకం, రాష్ట్ర అధ్యక్షులు చింతం సిద్ధూ మాదిగ, స్టూడెంట్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు సీఐని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చంతో పాటు శాలువాతో అభినందించారు.

## ప్రతి ఒక్కరు పొదుపు చేయడం అలవర్చుకోవాలి

దుగ్గొండి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

నెలలో సంపాదించిన సంపదనను ఒక్క రోజు పొదుపు చేసుకుంటే వృద్ధాప్యంలో ఆనందంగా జీవించవచ్చని పొదుపు సంఘం అధ్యక్షురాలు శంకేషి రమాదేవి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం గాయత్రి మహిళా పొదుపు సంఘం 14వ వార్షిక మహాసభ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి మహిళా సంఘంలో సభ్యత్వం పొంది తక్కువ వడ్డీతో రుణాలు పొందాలన్నారు. మహిళా సంఘాలను బలోపేతం చేసేవిధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. పాలకవర్గం గుండెకారి సుజాత, పోలోజు వీరలక్ష్మి, బాసాని రాధిక, వాణి, గణకురాలు తొగరు కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



# ఇసుక లారీలను అడ్డుకున్న గ్రామస్థులు

**-గ్రామ పంచాయతీ**

**అనుమతి లేకుండా రవాణా..!**



**మల్హర్‌రావు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామంలో ఆదివారం గ్రామస్థులు ఇసుక లారీలను ఆపి నిరసన వ్యక్తం చేశారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న ఇసుక క్వారీలలో ఇసుకను నింపుకొని తాడిచర్ల గ్రామ పంచాయతీ నుండి ఎలాంటి అనుమతి లేకుండా గ్రామ నడి మధ్యలో ఉన్న రోడ్డుపై దాదాపు నెల రోజుల నుండి ఇరాత్రి పగలు ఇసుక రవాణా చేస్తుండడంతో ఆగ్రహించిన గ్రామస్థులు లారీలను అడ్డుకున్నారు. తమ గ్రామానికి ఎలాంటి ఉపయోగంలేని, గ్రామ ప్రజలకు ఎలాంటి ఉపాధి లేని ఇసుక క్వారీలలో ఇసుకను నింపుకొని ప్రజల ప్రాణాలకు ప్రమాదకరంగా భారీ వాహనాలలో ఇసుక తరలిస్తున్నారని ఆరోపించారు. నిరసన కార్యక్రమంలో గ్రామానికి చెందిన కామ బాపు, కుంట సదానందం, అర్ని రాజబాబు, దేవరనేని రాజేశ్వరరావు, రాగం అయిలయ్య, కామ శంకర్ తదితరులు పాల్గొన్నారు. విషయం తెలుసుకున్న కొయ్యూరు పోలీసులు ఇసుక లారీలను కొయ్యూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు.




## ఎస్సైని మర్యాద పూర్వకంగా కలిసిన మెంగాని అశోక్

**కాళేశ్వరం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన భవాని సేన్‌ను బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెంగాని అశోక్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి తీపి పంపకాలు చేశారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మంగాయి లక్ష్మణ్, సీనియర్ నాయకులు గండెసిరి సత్యనారాయణ, గండెసిరి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సుల్లోనే సురక్షిత ప్రయాణం

**-పరకాల డిపో మేనేజర్ రవి చందర్**

**చిట్యాల, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**

ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి ప్రమాదాలకు గురికావద్దని, ఆర్టీసీ బస్సు సర్వీసులలోనే సురక్షిత ప్రయాణమని పరకాల ఆర్టీసీ డిపో మేనేజర్ రవి చందర్ అన్నారు. ఈమేరకు మండలకేంద్రంలో మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర కోసం ఏర్పాటు చేయనున్న బస్సు సెంటర్ స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..చిట్యాల, టేకుమట్ల మండలాల భక్తుల కోసం చిట్యాల సెంటర్‌లో 46బస్సులను అందుబాటులో ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈనెల 20నుండి 24వరకు బస్సు సర్వీసులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన మహాలక్ష్మీ పథకం అమల్లో కొనసాగుతుందని, మహిళలు తమ ఒరిజినల్ ఆధార్ కార్డుతో వచ్చి కండక్టర్‌లకు సహకరించాలని కోరారు. పెద్దలకు రూ.250, పిల్లలకు రూ.140చార్జీలు ఉంటాయని చెప్పారు. మహిళలు ఉచిత ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట ఆర్టీసీ సిబ్బంది సాదా నందకుమార్, నరసింహ రాములు, రవీందర్, రాజేందర్, యాదగిరి, నారాయణ, సారయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీల అభివృద్ధికి పెద్దపీట

**- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

**భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**



భూపాలపల్లి మునిసిపాలి టీలోని అన్ని కాలనీల అభివృద్ధికి పెద్దపీట వేయడం జరుగుతుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి మునిసిపాలిటీ పరిధిలోని రాంనగర్, ఎల్‌బీనగర్, రెడ్డికాలనీ, పుల్లూలరు రామయ్యపల్లిలో రూ.3 కోట్ల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. కాలనీల్లో మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. త్రాగునీరు, సైడ్ డ్రైనేజీలు, సీసీరోడ్లు ఇతరత్రా సమస్యలేమైనా ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, కురిమిళ్ల రజిత-శ్రీనివాస్, 30వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ మాడ కమల, కాంగ్రెస్ నాయకులు బుర్ర కొమురయ్య, పిప్పాల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్చకుల సమస్యలు పరిష్కరించాలి

**మొగుళ్లపల్లి,ఫిబ్రవరి18,ప్రభాతవార్త :**

ధూపదీప నైవేద్య అర్చకుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 20న చేపట్టిన చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలని ధూపదీప నైవేద్య అర్చకుల సంఘం భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంద్రిపాల మహదేవ్ కోరారు.ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..అర్చకులకు అందించే 6 వేల రుపాయాల వేతనం సరిపోవడం లేదన్నారు.ఏడు నెలల క్రితం నూతనంగా నియామకమైన అర్చకులకు ప్రభుత్వం నుండి గౌరవ వేతనం రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి అర్చకుల సమస్యలు పరిష్కారించాలన్నారు .కనీస వేతనం,ఉద్యోగ భద్రత ప్రధాన ఎజెండాగా చేపడుతున్న అర్చకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయ వంతం చేయాలన్నారు.

## ఆత్మీయ సమ్మేళనం

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 18 :**

మణుగూరు మండల కేంద్రంలోని అర్బన్ పార్కు రథం గుట్ట వెన్నల జలపాతం వద్ద శ్రీభార్గవ ఆటోమొబైల్స్ హీరో షోరూం సిబ్బంది ఆధ్వర్యంలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలు, పెద్దలు సాయంత్రం వరకు ఆటా పాటలతో సరదాగా గడిపారు. తొలుత శ్రీ భార్గవ ఆటోమొబైల్స్ యాజమాని నాసిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి ఆటల పోటీల్లో గెలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన అందరిది ఒకే కుటుంబం అని అదే శ్రీ భార్గవ ఆటోమొబైల్స్ ఫ్యామిలీ అని కొనియాడారు. ఈ సందర్భంగా షోరూం సిబ్బంది నాసిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రమేష్, కోటేశ్వరీ, క్రాంతి, సతీష్, కృష్ణారెడ్డి, ఓం ప్రకాష్, గణేష్, శ్రీను, పూర్ణ, నరేందర్‌రెడ్డి, ప్రసాద్, ఈశ్వర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆర్టీసీ డ్రైవర్లకు ఉచిత భోజనం

**-సురక్షా బస్టాండ్‌లో భక్తులకు టెంటు, కుర్చీలు, మంచినీటి ఏర్పాటు**

**-మణుగూరు లయన్స్ క్లబ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 18 :**

మణుగూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మణుగూరు సురక్షా బస్టాండ్ నుండి మహా జాతర మేడారంకు వెళ్తున్న భక్తుల సౌకర్యం కొరకు ప్రత్యేకంగా టెంటు, కుర్చీలు, మంచినీటి ఏర్పాటు చేస్తున్నట్లు, ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించి మాట్లాడారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్తున్న భక్తుల కొరకు బస్టాండ్‌లో సౌకర్యాలు ఏర్పాటు చేయడం పట్ల లయన్స్ క్లబ్ సభ్యులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ నెల 21, 22, 23 తేదీల్లో మణుగూరు ఆర్టీసీ ఆధ్వర్యంలో మహాజాతర మేడారంకు బస్సు సర్వీసు నడిపే ఆర్టీసీ డ్రైవర్లకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత భోజనం సౌకర్యం కల్పిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు తెలిపారు. ఆర్టీసీ డీఎం టి.స్వామి, లయన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ దుస్సా సమ్మయ్య, గాజుల రమేష్‌కుమార్, వన్నం కృష్ణమో హన్, తారా ప్రసాద్, అడబాల నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మహాముత్తారం ఎస్సైగా మహేందర్ కుమార్

**మహాముత్తారం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం(అదవిముత్తారం) ఎస్సైగా మహేందర్ కుమార్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. బదిలీలలో భాగంగా అధికారుల ఉత్తర్వుల మేరకు ఎస్సైగా మహేందర్ కుమార్ బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. ఈసందర్భంగా నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్సై మహేందర్ కుమార్ మాట్లాడుతూ..మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా సరే ఉపేక్షించేది లేదన్నారు. మండలంలో నిషేధిత వ్యాపారాలు, విక్రయాలు చేస్తున్న వారిపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని అన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే వారు ఎవరూ కూడా పైరవీలు చేయకూడదని, నేరుగా కలిసి తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షునిగా సమ్మయ్య

**మల్హర్‌రావు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**

మండలంలోని కొయ్యూరు ప్రెస్‌క్లబ్‌లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేసారపు నరేష్ అధ్యక్షతన అంబేద్కర్ యువజన సంఘం మండల కన్వీనర్‌గా మల్లారం గ్రామానికి చెందిన మంతెన సమ్మయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల నాయకులు తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పుల్ల ప్రేమ్ సాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జోగుల రాజు, లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు అజ్మీర సమ్మయ్య నాయక్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాండ్ర మల్లేష్ పాల్గొని ఎన్నిక నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ..జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, కుల వివక్షత లేని సమాజం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అక్కపాక సమ్మయ్య, పులిగంటి రాములు, ఇందారపు ప్రభాకర్, దామెర ముత్తయ్య, శనిగరం కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# సకల అసమానతల నిర్మూలన కోసం అవిశ్రాంత కృషిసల్పిన డా.జయగోపాల్

**-సంస్మరణ సభలో సంఘాల నాయకులు**



*ప్రభాతవార్త,ప్రతినిధి-హన్మకొండ:* తరతరాలుగా భారతదేశంలో సృష్టించి కొనసాగిస్తున్న వర్ణ వ్యవస్థ పట్ల ఏర్పడిన సకల అసమానతలను రూపుమాపడం కోసం భారత నాస్తిక సమాజం వ్యవస్థాపక చైర్మన్ డా.జయగోపాల్ నిర్విరామ కృషి చేశారని పలువురు వక్తలు అన్నారు. ఆదివారం హన్మకొండ జిల్లా కేంద్రం భీమారం పెరియార్ భవన్ భారత్ నాస్తిక సమాజం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగిన డా.జిలకర శ్రీనివాస్, ఆల్ఇండియా ఓబీసీ చైర్మన్ సాయిని నరేందర్, మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి, హరికృష్ణ సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ సమన్వయకర్త చార్వాక, హేతువాద సంఘం నాయకులు రమాదేవి, వేదాంత, భారత నాస్తిక సమాజం రాష్ట్ర కన్వీనర్ ఉప్పులేటి నరేష్ మూఢ నమ్మకాల నిర్మూలన సంఘం అధ్యక్షుడు బైరి నరేష్ తదితర నాయకులు జయగోపాల్ సమాజహితం కోసం చేసిన త్యాగ పూరిత పోరాటాన్ని కొనసాగించినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని వారు అన్నారు. రాబర్ట్ గ్రీన్ ఇంగిర్ సాల్, చార్లెస్, బార్లె లాంటి అంతర్జాతీయ మానవ హక్కుల నేతలతో పాటు భారతదేశంలోని డా.బి.ఆర్.అంబేద్కర్ పెరియార్ లాంటి మహనీయులను అధ్యాయనం చేసి వారి భావజాలాన్ని ఆయుధంగా చేసుకొని పోరాటం చేయడమే కాకుండా ఇంగ్లీష్, తెలుగులో ఎన్నో రచనలు చేసి, ఎన్నో సమావేశాల్లో ప్రసంగాలు చేసి ప్రజలను చైతన్యం చేయడంలో జయగోపాల్ కృషి చాలా గొప్పదని వారు అన్నారు. కుల వివక్ష, వర్ణ వివక్ష లింగవివక్షతతో పాటు మూఢనమ్మకాల నిర్మూలన, మానవ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేసిన జయగోపాల్, భారతదేశంలో మూడనమ్మకాల నిర్మూలన చట్టం తీసుకురావాలని ఎంతో పోరాటం చేశారని తెలిపారు. భారత సమాజంలో జరుగుతున్న పోరాటాలకు మద్దతు పలుకుతూ, జరుగుతున్న దుష్ట సంఘటనలపై తీర్మానాలు చేశారు. ఢిల్లీలో జరుగుతున్న రైతాంగ పోరాటానికి మద్దతు తెలిపారు. కామారెడ్డిలో మహిళపై జరిగిన దాడిపై వరంగల్ జిల్లాలో మంత్రాల నెపంతో తల్లి కొడుకులను హత్యను, దన్వాడ చర్చిపై ఆర్ఎస్ఎస్ చేసిన మూఖ దాడిని భారత నాస్తిక సమాజం ఖండిస్తున్నట్లు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో భారత నాస్తిక సమాజం జాతీయ నాయకులు శ్యామల, రశీదు, జ్యోతికుమార్, రాష్ట్ర నాయకులు గుమ్మడిరాజుల సాంబయ్య గుత్తికొండ చక్రాధర్, పెండ్యాల సుమన్, జాబాలి, యాదగిరి, వివిధ సంఘాల నాయకులు, ఐతమ్ నగేష్, చాపర్తికుమార్‌గాడ్గే, పటేల్, వనజక్క, వెలుగు వసుతక్క, అరునక్క, రమాదేవి, అమ్మఒడి శ్రీనివాస్, సింగారపు అరుణ, స్వప్న, సంతోష్, అనిల్, రాసమల్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి రాష్ట్ర నాయకులు



*ప్రభాతవార్త-కరీమాబాద్:* వరంగల్ నగరంలో ఆదివారం జరిగినటువంటి పలు వివాహాది వేడుకలకు హాజరై నూతన వధూవరులను, ఆశీర్వదించి,శుభాకాంక్షలు బిజెపి రాష్ట్ర నాయకులు,వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ తెలియజేశారు.

## మేడారం జాతరకు విస్తృత ఏర్పాట్లు: సీఎస్

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



మేడారంలో ఈ నెల 21వ తేదీ నుంచి ప్రారంభమయ్యే సమ్మక్క సారలమ్మ జాతరకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నాట్లు, రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలిపారు. జాతర నిర్వాహణ ఏర్పాట్లపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో శనివారం ఆమె సచివలయం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ జాతరలో దాదాపు 4800 సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నాం. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి 6000 బస్సులను మేడారానికి నడుపుతున్నామన్నారు. దాదాపు 9000 మంది బస్సు డ్రైవర్లను నియమించాం. జాతరలో పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వాహణకు 4000 మంది కార్మికులను నియమించాం. 5600 మరుగుదొడ్లను ఏర్పాటు చేయడంతో పాటు నిర్వాహణకు వెయ్యి మందిని నియమించాం. గద్దెల దర్శనానికి క్యూ-లైన్ల ఏర్పాటు పూర్తయింది. జాతరలో కల్తీ ఆహార పదార్థాలను నిరోధించడానికి ఫుడ్ చెకింగ్ ఇన్‌స్పెక్టర్లనూ నియమించాం. కమాండ్ కంట్రోల్ రూమ్ పర్యవేక్షణకు ఐదుగురు ఐఏఎస్ అధికారులను నియమిస్తున్నాం అని తెలిపారు. టెలికాన్ఫరెన్స్‌లో డిజీపీ గురిగుప్తా, ఎండోమెట్స్, ఎక్సైజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్ శర్మ, ముఖ్య కార్యదర్శులు శ్రీనివాసరాజు, సందీప్‌కుమార్, సుల్తానియా, రిజ్వీ, వాణిప్రసాద్, నాగిరెడ్డి, రాహుల్‌బొజ్జా, క్రిస్టినాజాడ్ చోంగ్తు శరత్, తదితరులు పాల్గొన్నారు.

## బాల్‌బ్యాట్మెంటన్ ఇన్విటేషన్ టోర్నమెంట్లో ద్వితీయ స్థానంలో నిలిచిన వరంగల్ యంగ్ స్టార్ జట్టు

*ప్రభాతవార్త- సుబేదారి:* హైదరాబాద్‌లోని కూకట్పల్లి కెపిహెచ్బి కాలనీ రమ్యగ్రౌండ్స్‌లో ఆదివారం భగత్‌సింగ్ స్పోర్ట్స్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాల్‌బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో ఫైనల్లో సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ జట్టుతో యంగ్‌స్టార్ జట్టు తలపడి ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ కార్యక్రమంలో భగత్‌సింగ్ స్పోర్ట్స్ క్లబ్ అసోసియేషన్ అధ్యక్షులు నారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్, బాల్ బ్యాట్మెంటన్ స్టేట్ సెక్రటరీ రవీందర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ కమిటీ ఎన్నిక

*భీమదేవరపల్లి ప్రభాతవార్త:*



మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ అంబేద్కర్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు మాడుగుల ఈశ్వరయ్య కొమురయ్య, అశోక్ పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించగా అంబేద్కర్ సంఘం సభ్యులు ఏకగ్రీవంగా అధ్యక్షులుగా మాడుగుల భరత్, ప్రధాన కార్యదర్శిగా మాడుగుల నరేందర్, ఉపాధ్యక్షులుగా అజిత్, కోశాధికారిగా మాడుగుల వేణు, కార్యవర్గ సభ్యులుగా మాడుగుల రమేష్, దిలీప్, మాడుగుల బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నవీన్, వెల్తురు ప్రేమ రాజ్, బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పోరాటానికి దేశవ్యాప్తంగా మద్దతు

*భీమదేవరపల్లి ప్రభాతవార్త:* ఢిల్లీలో చేస్తున్న రైతుల పోరాటానికి దేశవ్యాప్తంగా మద్దతు జేఏసీ హుస్నాబాద్ నియోజకవర్గం కో కన్వీనర్ చెప్యాల ప్రకాష్ కోరారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. ఎమ్మెస్ స్వామినాధన్ కమిషన్ సిఫార్సులకు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, మోడీ ప్రభుత్వం రైతులపై దాహం కన్నా సాగిస్తుందని, దేశ ప్రజలు, రైతులు ఆగ్రహాన్ని చూడవలసి వస్తుందని హెచ్చరించారు. రైతులు తమ హక్కుల సాధన కోసం శాంతియుతంగా ఢిల్లీలో నిరసన దీక్ష చేస్తున్న రైతులపై కేంద్ర ప్రభుత్వం బాష్ప వాయువును ప్రయోగించడం అమానుషమని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వంపై హుస్నాబాద్‌లో ఉదయం 10 గంటలకు రైతులతో పెద్ద ఎత్తున ర్యాలీ చేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కిషన్ కొమురయ్య, మైసయ్య తదితర రైతులు పాల్గొన్నారు.



## కిక్ బాక్సింగ్‌లో సత్తా చాటిన అమ్రినాను శాలువాతో సత్కరించిన రాజు

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*



మండల కేంద్రానికి చెందిన ఎండీ.అమ్రీనా ఇంద్రనగర్‌లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న ఎండి.అమ్రిన ఢిల్లీలో జరిగిన జూనియర్ కిక్ బాక్సింగ్‌లో సత్తా చాటగా స్థానిక ఎంపీటీసీ మండల ఫోరం అధ్యక్షులు కాడారి రాజు కుటుంబ సభ్యులను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అమ్రినాను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ రాజు మాట్లాడుతూ.. పాఠశాల స్థాయిలో కష్ట పడటము నేర్చుకోవాలని, కష్టపడితే సాధించలేనిది ఏది లేదని అన్నారు. సెలక్ట్ అయినవారికి బ్యాంకాక్ దేశంలో జరుగుతున్న క్రీడాలకు అమ్రీన ఎంపికైనట్టు కోచ్ సాంబశివరావు ఈ సందర్భంగా అన్నారని క్రీడాకారిని కుమారి అమ్రీనా ప్రపంచ దేశాలకు పోయి విజయం సాధించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నట్లు ఎంపీటీసీ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో మరణించిన గీతా కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**-తాడి కార్పొరేషన్ అధికారి పాముకుంట్ల రవీందర్ గౌడ్**

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:* ఎలకతుర్తి మండలం దండేపల్లి గ్రామానికి చెందిన గునిగంటి తిరుపతి గౌడ్ వృతి రీత్యా తాడిచెట్టు ఎక్కి కల్లు గీస్తూ ఉండగా కొద్ది రోజుల క్రితం మోకుజారి చెట్టుపై నుండి కిందపడి అక్కడికక్కడే మృతి చెందగా తాడి కార్పొరేషన్ అధికారి పాముకుంట్ల రవీందర్ గౌడ్‌కు, శంకర్యకు ధన్యవాదాలు తెలుపుతూ మరణించిన వారి కుటుంబానికి ఆర్థిక సహాయం రూ.25వేలు తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు శ్రీపతి గోపి గౌడ్, ఉపాధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం కమలాపూర్ మండల అధ్యక్షులు మార్క అశోక్ గౌడ్, అర్వపల్లి స్వరాజ్యం గౌడ్, దండేపల్లి సొసైటీ అధ్యక్షులు మండ సమ్మయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యం, అదే అందరి లక్ష్యం

**మొదటి పేజి తరువాయి :**

*మేడారం, ప్రభాతవార్త :*

మేడారం వచ్చే లక్షలాది మంది భక్తుల ఆరోగ్యం బాగుండాలని పారిశుద్ధ్య పనులు చేపడుతున్నారు. ఈ క్రమంలోనే గ్రామస్తులే కాకుండా అధికారులందరూ లక్ష్యం కూడా పట్టుదలతో పనిచేయించాలని ప్రభుత్వం కోరుతుంది. ఈ క్రమంలో జాతరలోని రోడ్లను సెక్టార్‌లుగా విభజించి పారిశుద్ధ్య పనులు చేయించేందుకు జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య నడుం బిగించారు. మేడారంలోని గ్రామ పంచాయతీ రోడ్డు నుండి రెడ్డిగూడెం వరకు జంపన్న వాగు నుండి గద్దెల వరకు, సెల్ఫ్ డిపో నుండి చిలకలగుట్ట వరకు, మేడారం ఊరిలో నుండి ఆర్టీసీ వై జంక్షన్ వరకు, పారిశుద్ధ్య పనులను ముమ్మరంగా చేస్తున్నారు. నెల రోజులుగా చేస్తున్న ఈ పనులు పూర్తి దశకు వచ్చాయి.





ఆదివారం రోజు పారిశుద్ధ్య పనులను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ శ్రీజ పరిశీ లించారు. పారిశుద్ధ్య పనులు బాగు న్నాయని, డీపీవో వెంక య్యను అభినందించారు. ఎంపీ వోలు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ కార్మికులు, నిరంతరం చేస్తున్న శ్రమ వల్లనే రోడ్లన్ని శుభ్రంగా ఉన్నాయన్నారు. అంతేకాకుండా రోడ్లకు ఇరువైపులా గల మురికి గుంటలను లేకుండా పూడ్చడం, దుర్వాసన రాకుండా బ్లీచింగ్ చల్లడం, ఇందుకోసంగాను 18 టీంలను స్ప్రే చేసే కార్మికులను నియమించినట్లు డీపీవో వెంకయ్య కలెక్టర్ దృష్టికి తెచ్చారు.

# సేవాభావంతో విధులు నిర్వర్తించాలి

**మొదటి పేజి తరువాయి :**



మెరుగైన సేవలు అందించాలని తమ సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) సూచించారు. అమ్మవార్లను దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు రవాణా పరంగా ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన దిశానిర్దేశం చెశారు. వరంగల్‌లోని జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజ్(జెడ్ఎస్టీసీ)లో ఆదివారం మేడారం జాతర టీఆఎస్ఆర్టీసి సన్నద్దత సమావేశ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంస్థ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి మేడారం జాతరలో విధులు నిర్వహించేందుకు వచ్చిన అధికారులనుద్దేశించి ఆయన మాట్లాడారు. జాతరలో సిబ్బందికి



కేటాయించిన స్థానాలలో వారు మాత్రమే విధులు నిర్వహించేలా చూడాలని అధికారులను సూచించారు. భక్తులకు నిస్వార్థమైన సేవలు అందించి సంస్థకు మంచి పేరును తీసుకురావాలన్నారు. మేడారం జాతరకు మహాలక్ష్మి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం అందుబాటులో ఉంటుందని, సిబ్బంది దీనిని ఒక చాలెంజ్‌గా తీసుకొని జాతరలో ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేయాలన్నారు. జీరో ఫెయిల్యూర్స్‌తో పాటు యాక్సిడెంట్ ఫ్రీగా జాతర జరిగేలా ప్రతి ఒక్క సిబ్బంది కృషి చేయాలని పిలుపునిచ్చారు. డాక్టర్లు ప్రమాదాలకు అవకాశం కల్పించవద్దని, భక్తులతో మర్యాదపూర్వకంగా మెలగాలని సూచించారు. మేడారం మహాజాతరలో దాదాపు 15వేల మంది సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారని, వారికి వసతి సౌకర్యం, భోజన విషయంలో ఎలాంటి రాజీపడొద్దని అధికారులను ఆదేశించారు. మేడారం జాతరలో విధులు నిర్వర్తించే టీఎస్ఆర్టీసి సిబ్బంది కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో రూపొందించిన టీషర్ట్‌లను సంస్థ ఎండి వీసీ సజ్జనర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఆర్టీసి సీవవో డా.రవిచందర్, జాయింట్ డైరెక్టర్, అపూర్వ రావు, ఈడీలు ముని శేఖర్, కృష్ణకాంత్, వెంకటేశ్వర్లు, రఘునాథరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ ఆకాంక్ష కోసం పనిచేస్తున్న వారిని తప్పకుండా గుర్తిస్తాం

**మొదటి పేజి తరువాయి :**

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క మాట్లాడుతూ బిఆర్ఎస్ 10 యేండ్లలో ఏనాడు ఉద్యమకారులను కలిసింది లేదు వారిని పరామర్శించింది లేదు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్క అమరుడి కుటుంబానికి కూడా న్యాయం జరగలేదన్నారు. ప్రజాయుద్ధ నౌక గద్దర్ను గేటు బయట ఉంచి ప్రగతి భవన్లోకి అనుమతించలేదు. గత ప్రభుత్వంలో కవులను, కళాకారులను వాడుకొని వదిలేశారన్నారు. ప్రజలు విసిగిపోయి పదేళ్ల తర్వాత మార్పును తీసుకువచ్చామన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఎందరో అమరులు ప్రాణత్యాగం చేస్తే బిఆర్ఎస్ పాలనలో వారి పేరు మీద్ బార్ అండ్ రెస్టారెంట్లు పెట్టడం దరుణమన్నారు. ఉద్యమకారులు అంటేనే వారి జీవితాన్ని ప్రజల కోసం త్యాగాలు చేసిన వారు. ఉద్యమకారుల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా తప్పకుండా చర్చిస్తామన్నారు. ఉద్యమకారుల గుర్తింపు విషయంలో తప్పకుండా మా ప్రభుత్వంలో ఒక కమిటీ వేస్తామన్నారు. ఉద్యమకారులు ఉద్యమ భావజాలంతో నిరంతరం పనిచేసి నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడాలన్నారు. చాలా మంది ఉద్యమకారులు స్వరాష్ట్రం ఏర్పడ్డాక చితికిపోయారన్నారు. ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. మేడారం మహాజాతర అనంతరం ఉద్యమకారులు అందిరితో కలిసి సుదర్ఘీంగా మాట్లాడుతామన్నారు.




## పగిడిద్దరాజును దర్శించుకున్న మంత్రి సీతక్క

*గంగారం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త*



గ్రామంలో నెలకొని ఉన్న మేడారం సమ్మక్క భర్త పగిడిద్దరాజుపే మంత్రి సీతక్క దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతనం ఆలయ పూజారులకు పట్టు వస్త్రాలు అందచేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ పగిద్దరాజును ప్రభుత్వ ప్రత్యేక లాంచనాలతో తరలిస్తామని, పగిడిద్ద రాజు జాతరకు ఏలాంటి అసౌకార్యాలు కలుగకుండా చేస్తామన్నారు. ఆలయ ప్రాంగణంలో నీటి సౌకర్యం పూర్తిస్థాయిలో లేకపోవడంతో అర్‌డబ్లుఎస్ ఏఈపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలుగుకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదశించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జడి వెంకటేశ్వర్లు, ఎంపిపి సువర్ణపక సరోజన జగ్గారావు, జడ్పీటీసి ఈసం రాము, వైస్ ఎంపిపి మూడిగా వీరభద్ర పోతయ్య, కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 15లోపు దూరవిద్య డిగ్రీ, పీజీ కోర్సుల ఫీజు చెల్లించాలి

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి18 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్శిటీ దూరవిద్య కేంద్రం అందిస్తున్న డిగ్రీకోర్సుల ద్వితీయ, తృతీయతోపాటు పీజీ రెండవ ఏడాది 2023-24ఏడాది కోర్సుల ఫీజులు, పరీక్షల ఫీజులను మార్చి 15వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా చెల్లించుకోవాలని దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ప్రొ.వల్లూరి రామచంద్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల మొదటి, రెండో ఏడాది పూర్తిచేసిన అభ్యర్థులు తమ టర్మ్ ఫీజులు చెల్లించుకోవాలని పేర్కొన్నారు. బీఏ, బీకాం(జనరల్, కంప్యూటర్) బీబీఎ, బీఎస్సీ తోపాటు పీజీ రెండవ ఏడాది కోర్సుల విద్యార్థుల తమ పరీక్షల ఫలితాల కోసం వేచి చూడకుండా కోర్సుల ఫీజులు చెల్లించుకుని స్టడీమెటీరియల్ పొందాలని తెలిపారు. ఇతర వివరాలకు 0870-2461480 / 2461490లో సంప్రదించాలని డైరెక్టర్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం తెలిపారు. ఇదిలా ఉండగా దూరవిద్యకేంద్రం అందిస్తున్న ఏంఎ, ఎంకామ్, ఎంఎస్సీ మొదటి ఏడాది పూర్తయిన అభ్యర్థులందరు రెండో ఏడాదికి కోర్సు టర్మ్ ఫీజులను ఎలాంటి అపరాధ రుసుము లేకుండా మార్చి 15వరకు చెల్లించుకోవాలని డైరెక్టర్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం వెల్లడించారు.

## మేడారం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి

*ప్రభాతవార్త-కరీమాబాద్:*



మేడారం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతీ ఒక్కరు నిబద్దత, అంకిత భావంతో పని చేసి గతంలో కంటే మెరుగైన సేవలు భక్తులకు అందించాలని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ అటవీ, పర్యావరణ శాఖ మాత్యులు మంత్రి కొండా సురేఖ అధికారులను సూచించారు.

## వరంగల్ బస్టాండ్ నుండి మొదలు అయిన మేడారం జాతర స్పెషల్ బస్సులు

*ప్రభాతవార్త-కరీమాబాద్:*

వరంగల్ బస్టాండ్ నుండి మొదలు అయిన మేడారం జాతర స్పెషల్ బస్సులు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ నాజీయా, ఎస్ఎం గౌస్, యాకూబ్ పాషా పాల్గొని ప్రారంభించారు. సమ్మక్క సారలమ్మ దర్శనం అందకు కనుల పండుగగా చేసుకోవాలని, ఇట్టి అవకాశాన్ని ప్రజలు వినియోగించుకొని ఆర్టీసీ వారికి సహకరించగలరని తెలియపరిచారు. పెద్దలకు రూ.250, పిల్లలకు రూ.140, తెలంగాణ మహిళలకు ఫ్రీ జర్నీ అని తెలియజేశారు.

# నేటి నుండి మేడారం గద్దెవద్ద కు ఆర్టీసి బస్సులు ప్రారంభం

**కొత్తగూడ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

నేటి నుండి మేడారం సమ్మక్క సారలమ్మ జాతర కు నర్సంపేట డిపోనుండి ప్రత్యేక బస్సులను డిఎం ప్రసన్నలక్ష్మి,సిఐ భవాని ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నామని కండాక్టర్ ఒరుగంటి కొమ్మాలు,రూపిక సుమన్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క,తహాశీల్దార్ రమాదేవి, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు,ఎంపీపీ బానోత్ విజయ,జడ్పీటీసి పుల్సం పుష్పలత,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య,స్థానిక సర్పంచ్ మల్లెల రణధీర్ ఆధ్వర్యంలో ప్రారంభం జరుగుతుందని అన్నారు.మహిళలకు ఏదైన ఒరిజనల్ గుర్తింపు కార్డు,ఆధార్ కార్డు జీరో టిక్కెట్, పురుషులకు ఫుల్ టిక్కెట్ రూ.300 పిల్లలకు రూ. 170 ఉంటుందని అన్నారు.ఈ అవకాశాన్ని కొత్తగూడ,గంగారం మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పులుపునిచ్చారు.




# ఎస్సారెస్పీ కాలువలో ఆరేండ్ల పాప మృతదేహాం

**కేసముద్రం/ఇనుగుర్తి,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**



ఎస్సారెస్పీ కాలువల ద్వార ప్రవహిస్తున్న నీటిలో 6ఏండ్ల పాప మృతదేహాం కొట్టుకొచ్చి మండల ంలోని మూలస్దంబం బ్రిడ్జి వద్ద ఉన్నట్లు స్ధానికులు గుర్తించా రు.మృ తిదేహాన్ని కాలువలో పడి ఉన్న చిన్నారి మృ తదేహాన్ని నీటిలోనుండి తీసి కాలువ బ్రిడ్జిపై ఉంచి పోలీసులకు సమాచారం అందించారు.కాగ పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# ఛలో సెక్రెటీరియేట్‌ను విజయవంతం చేయాలి

**ఇనుగుర్తి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**



ఈ నెల 20న అర్చకసంఘం ఆధ్వ ర్యంలో నిర్వహించే ఛలో సెక్రె టీరియేట్‌ను విజయవంతం చే యాలని అర్చక సంఘం జిల్లా అ ధ్య క్షులు తిరునగిరి కృష్ణవ ాచార్యులు పిలు పునిచ్చా రు.ఆ దివాం ం మండల కేం ద్రంలో విలేకరులతో మాట్లా డు తూ.. ...ప్రభుత్వం దూపదీప నైవే ద్యం నిమిత్తం పూజారులకు అంది ంచే గౌరవ వేతనం రూ.6వేలు పూజా రుల కుటుంబ జీవనాలకు సరిపోవడం లేదని,ప్రభుత్వం పూజారుల సంక్షే మాన్ని దృష్టిలో పెట్టుకుని గౌరవ వేతనం పెంచాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, మంత్రి కొండ సురేఖకు వినతిపత్రాలు అందించే ఛలో సెక్రెటీరియేట్ కార్యక్రమానికి సంఘం సభ్యులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# రేపటి నుండి యాదాద్రి మేడారం చల్లూరు జాతర ప్రారంభం

## ఎల్లమ్మ బోనాలతో అడవి తల్లుల మేళా మొదలు

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండలం చల్లూరు గ్రామ రెవెన్యూ పరిధిలోని యాదాద్రి మేడారం అడవి తల్లుల సమ్మక్క సారలమ్మ జాతర రేపటినుండి సాంప్రదాయ బద్ధంగా ఘనంగా ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా నిర్వాహకులు పూర్తి ఏర్పాట్లు చేశారు. ఎత్తైన ప్రదేశంలో ఆహ్లాద వాతావరణంలో ప్రకృతి రమణీయ కమనీయ అందాల మధ్య ఈ వన దేవతలు కొలువు తీరాయి. సమీప 11 గ్రామాల ప్రజలు జాతర ఏర్పాట్లలో తమ వంతు భాగస్వామ్యం వహించారు. ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతుల మీదుగా వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేసి పరిసర గ్రామాల్లో ఇంటింటికి పోస్టర్‌లను అతికించి ప్రత్యేక వాహనాల ద్వారా మైకు ద్వారా ప్రచారం నిర్వహించారు. ఈనెల 20వ తేదీన ఎల్లమ్మకు బోనాలు, 21వ తేదీన సారలమ్మ గద్దెపైకి రావడం, 22వ తేదీన సమ్మక్క గద్దపై ప్రవేశించడం, 23వ తేదీ మొక్కులు, 24వ తేదీ వన ప్రవేశంతో జాతర ముగుస్తుందని నిర్వాహకులు



చెప్పారు. పొట్టిమర్రి, ఇబ్రహీంపురం చౌరస్తాల నుండి భక్తులకు ఉచిత ఆటో వాహన సదుపాయాలను కల్పించినట్లు, ఉచిత మంచినీటి సరఫరా, ఉచిత విద్యుత్తు, వైద్యం ఏర్పాటు చేయనున్నట్లు, చివరి రోజు ఉచిత ప్రసాద పంపిణీ చేపట్టనున్నట్లు తెలిపారు. వ్యాపారస్తులకు కూడా ఉచితంగా స్థలాన్ని కేటాయించినట్లు చెప్పారు. మొదటిసారిగా ప్రారంభమవుతున్న ఈ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో హాజరుకవాలని, వనదేవతల ఆశీస్సులు పొందాలని వారు కోరారు. ఇప్పటికే పలువురు భక్తులు జాతర ప్రాంగణంకు వచ్చి దర్శనాలు చేసుకుంటున్నారని నిర్వాహకులు చెప్పారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పూర్తి ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.

# సాగర్ నీటిని విడుదలచేసి సాగు, త్రాగు నీటి సమస్యను పరిష్కరించాలి

**నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

సాగర్ ప్రాజెక్ట్ నుండి నీటిని విడుదల చేసి సాగు, త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక బిఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో మండల, పట్టణ బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఏరా ్ప టుచేసిన విలేకరుల సవ ావేశ ంలో మాట్లాడారు. ప్రస్తుత ఆయక ట్టులో యాసంగి పంటలు సాగుచేసి ఎండిపో తున్న వరిపంటను రక్షించాలని కోరారు. సాగునీరు లేక రైతులు ఇబ్బంది పడుతుంటే గ్రామాలలో త్రాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోజురోజుకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున రానున్న కాలంలో నీటి ఎద్దడి మరింత తీవ్రత అయ్యే ప్రమాదం ఉందని, తక్షణమే సాగర్ నీటిని విడుదల చేయాలన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం సాగర్ డ్యాంలో డెడ్ స్టోరేజీలో నీరు ఉన్న సమయంలోకూడా యాసంగి పంటకు విడతలవారీగా నీటిని విడుదల చేసి రైతులకు అండగా నిలిచిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నీటిపారుదలశాఖ మంత్రిగా ఉన్నందున సాగర్ నీటిని విడుదల చేయించి రైతులను ఆదుకోవాలన్నారు. భూగర్భ జలాలు అడుగంటిపోతున్నందున గతంలో విడుదల చేసిన విధంగానే సాగర్ నీటిని విడుదల చేసి గొలుసుకట్టు కాలువల ద్వారా చెరువులను నింపాలన్నారు. వ్యవసాయానికి ఇచ్చే విద్యుత్ లో వోల్టేజిగా సరఫరా కావడం, దీనికితోడు భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో మోటార్లు కాలిపోయి రైతులు కష్టాలు పడుతున్నారన్నారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని కోరారు.చేశారు. శ్రీనునాయక్, బాలునాయక్, హేమ్లనాయక్, శంకర్‌నాయక్, రాము పాల్గొన్నారు.

# నూతన ఎస్ఐని సన్మానించిన గంధమల్ల గ్రామ శాఖ అధ్యక్షుడు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

తుర్కపల్లి మండలం నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ తక్యుద్దీన్‌ను తుర్కపల్లి మండలం గంధమల్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల ఓబీసీ మండల ప్రధాన కార్యదర్శి ఆవుల అశోక్ యాదవ్, నాయకులు బొత్త రాజు యాదవ్ పాల్గొన్నారు.

# గ్రంధాలయ అభివృద్ధికి ప్రణాళిక

**మోత్కూర్ ప్రభాతవార్త:**

మండలంలోని పాలడుగు గ్రామంలో గ్రంధాలయం అభివృద్ధి గురించి చర్చించుటకు గ్రామ మాజీ సర్పంచ్ మర్రిపెల్లి యాదయ్య అధ్యక్షతన సమావేశం నిర్వమించారు. ఈ సమావేశంలో గ్రంధాలయం అభివృద్ధి కొరకు నిధుల సమీకరణ, పోటీ పరీక్షల నిమిత్తం కావలసిన పుస్తకాల సేకరణ గురించి చర్చించారు. ఈ సమావేశంలో బరిగెల రాజు, ఎండి.హబీబ్, పబ్బు కంట్లం, ముప్పిడి అశోక్, ముక్కంల అశోక్, పి.హరికృష్ణ, కె.స్వరాజ్, జి.ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్స్ఆఫ్ హానర్ అవార్డ్ అందుకున్న డాక్టర్ హరికృష్ణగౌడ్

**హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన డాక్టర్ తండు హరికృష్ణగౌడ్ పెన్ ్స ఆఫ్ హానర్ అవార్ ్డ అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ హరికృష్ణ గౌడ్ మాట్లాడుతూ తాను రచించిన ఎవాల్యుయేటింగ్ ఫ్యాక్టర్స్ ఎఫెక్టింగ్ యూజ్ ఆఫ్ మెడికల్ డయాగ్నస్టిక్స్ ఎక్విప్‌మెంట్ ్స అనే పుస్తకానికిగాను ప్రశాస్ పబ్లికేషన్ హైద్రాబాద్ నుండి పెన్ ్స ఆఫ్ హానర్ అవార్ ్డ పొందినట్లు తెలిపారు. ఈ పుస్తకంలో డయాగ ్నస్టిక్స్ సంబంధించిన పరికరాలు, వాటి యొక్క పనితీరు, ల్యాబ్ మిషనరీ క్వాలిటి కంట్రోల్స్ ద్వారా రక్త పరీక్షల్లో వచ్చే కచ్చితత్వం గురించి క్లుప్తంగా వివరించినట్లు తెలిపారు. మెడిసిన్ విద్యార్థులకు ఈ పుస్తకం బాగా ఉపయోగపడుతుందన్నారు. త ్వరలో ఈ పుస్తకం అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లలో రిలీజ్ చేస్తానన ా ్నరు. హైద్రాబాద్‌లోని ట్యాంక్‌బండ్ మోక్ష గార్డెన్స్ నందు ఆదివారం ఈ పుస్తకాన్ని ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈ కా ర్యక్రమంలో పలువురు పబ్ ్లషర్స్, డాక్టర్లు, ఆయా యూనివర్సిటీల వైస్ ఛాన్స్‌లర్లు, ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

# వైభవంగా మహాసౌరయాగ మహోత్సవం

**మేళ్లచెరువు ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం త్రిచ మహాసౌరఅరుణ ద్వాదశావరణపూర్వక మహాసౌరయాగ మహోత్స వ కార్యక్రమాలు, హోమములు, సహస్రనామ అర్చనలు, అభిషేకములు, హారతులు, సూర్యనమస్కారములు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, సీతాకుమారి, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, సాయిగోపాలశర్మ, సాయిశర్మ, ప్రసాదాచార్యులు, మోహనకృషమాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

